క్లుప్తంగా

మంత్రి పొంగులేటికి అభినందనలు..



శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలుపుతున్న రవి, తదితరులు

ఖమ్మంఅర్బన్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శ్రీబాలాజీ ఎస్టేట్ ఎండీ వత్సవాయి రవి మంగళవారం కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. అభినందలు తెలిపిన వారిలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అనుమతితోనే పనుల నిర్వహణ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికలకు సంబంధించిన అన్ని పనులను ఆర్‌ఓ ముందస్తు అనుమతితోనే చేపట్టినట్లు కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనులన్నింటిని 13 మంది కాంట్రాక్టర్లు చేశారని, ఆన్‌లైన్ టెండర్ల ద్వారా పనులు అప్పగించినట్లు పేర్కొన్నారు.

పండ్లు పంపిణీ

ఖమ్మంసహకానగర్: థ్యాంక్స్ గివింగ్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని జమ్మిబండలోని నారాయణ ఈ టెక్నో పాఠశాల ఆధ్వర్యాన మంగళవారం సంకల్ప సేవా సమితి సమక్షంలో రితన్య ఆస్పత్రిలో తలసేమియా పిల్లలకు పండ్లు, ఆర్థిక సాయం చేసినట్లు పాఠశాల ఏజీఎం ఎస్.వేణుగోపాల్, ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ సాహో తెలిపారు. ఈ కార్యక్రమంలో రితన్య ఆస్పత్రి డాక్టర్ నారాయణమూర్తి, ఏఓ జయచంద్ర, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రార్థన చేస్తున్న పాస్టర్లు

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు వెగ్గళం ఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యాన సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ప్రేయర్ టవర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు (రాజమండ్రి) తదితర పాస్టర్లు పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మందా సంజీవరావు, స్పెషల్ ఆఫీసర్ తిమోతి, మాజీ అధ్యక్షుడు బోడ దానియేలు, నందిపాటి అభిషేక్, సెక్రటరీ నల్లగట్ల లాజర్, ట్రెజరర్ కూరపాటి శామ్యూల్, లేగల జీవరత్నం, లింగాల జయరాజ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి..

ఖమ్మం మామిళ్లగూడెం: ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ముస్లిం మైనారిటీ నాయకులకు తగిన న్యాయం చేయాలని పలువురు మైనారిటీ నాయకులు కోరారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మైనారిటీలకు ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అబ్బాస్, జావీద్, ఎస్‌డీ మహ్మద్, యశ్వంత్ వర్దన్, మహబూబ్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	హాయ్ నాన్న
సాయిరాం	సహస్ర
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	3
వంకాయ	66		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	66	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	66	తోటకూర	3
దొండ	48		10
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	60	మెంతికూర	2
క్యాబేజీ	20		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

పనులు సాగవు.. బాధలు తీరవు!

తహసీల్‌లో ఆగిన టాయిలెట్లు, ప్రహరీ నిర్మాణ పనులు

- ఎన్నికల పేరుతో వాయిదా వేసిన అధికారులు
- కరువైన మౌలిక వసతుల కల్పన
- అవస్థలు పడుతున్న మండలవాసులు, ఉద్యోగులు
- పట్టించుకోని పాలకులు



నిలిచిన తహసీల్ ప్రహరీ నిర్మాణ పనులు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని మండల కార్యాలయాల కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన తహసీల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలు నిర్మించారు. ఆయా కార్యాలయాలకు వచ్చి పోయే వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేశారు. కానీ తహసీల్‌కు నిర్మించాల్సిన ప్రహరీ , టాయిలెట్ల నిర్మాణ పనులు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. దీంతో ఆయా కార్యాలయాలకు వచ్చే మండలవాసులు, ఉద్యోగులు మౌలిక సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతున్నారు.

ఎన్నికల నేపథ్యాన పనుల్లో జాప్యం..

గత కొన్ని మాసాలు క్రితం ఎంపీ గ్రాంట్ నుంచి నిధులు మంజూరు కాగా తహసీల్ నిర్మాణం చేసిన కాంట్రాక్టర్‌కే ఆ పనులను అప్పగించారు. మొదట్లో పనులు ప్రారంభించగా.. తర్వాత ఎన్నికల పేరుతో పనులు నిలిపి వేసినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ ఎన్నికలకు, నిర్మాణ అభివృద్ధి పనులకు ఏంటి సంబంధమని మండల వాసులు ప్రశ్నిస్తున్నారు.

కనీస సౌకర్యాలు కరువు..

కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే వారికి కాసేపు వేచి ఉండడానికి సరైన వసతి కానీ తాగు నీరు కానీ అందుబాటులో లేదు. అంతేకాక వాహనాల పార్కింగ్ కూడా సమస్యగానే ఉంది. టాయిలెట్లు లేకపోవడంతో పురుషులు దూరంగా వెళ్లి చెట్లు, పొదలు చాటున కానిస్తుండగా.. మహిళల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. వేచి ఉండడానికి, తాగునీరు కొని తాగుదామన్నా సమీపంలో దూకాణాలు కూడా లేకపోవడంతో కిలో మీటరుపైగా దూరం వెళ్లాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు. ప్రధాన రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా విస్తరిస్తున్న నేపథ్యాన కార్యాలయాలకు ఎదురుగా గతంలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను తొలగించడంతో నీడ కోసం బయట కూడా వేచి ఉండే పరిస్థితి లేకుండా పోయింది. ఫలితంగా కార్యాలయాల పరిసరాలు లేదా ఆవరణంలో ఎండలో నిలబడాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆగిన పనులు వేగవంతంగా పూర్తి చేసి, కనీసం ఒక కార్యాలయానికైనా మంజూరైన టాయిలెట్లను పూర్తి చేస్తే కొంతమేరకు బాధలు తగ్గుతాయని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



ఆగిపోయిన టాయిలెట్ల నిర్మాణం

త్వరలో పూర్తి చేయిస్తాం..



ఎన్నికల కోడ్‌తో టాయిలెట్ పనులు ఆపాల్సి వచ్చింది. ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాం. ఈనేపథ్యంలో ప్రధాన రోడ్డు విస్తరణలో భాగంగా కార్యాలయానికి ఎదురుగా రింగ్(జంక్షన్) వస్తుందని, ప్రహరీ నిర్మాణాన్ని లోపలికి 10 అడుగులు జరపన్నారు. దీంతో ఆ పనులు కూడా నిలిపివేశాం. త్వరలోనే పూర్తి చేయిస్తాం.

– ఆదిత్యరాజు, మండల పీఆర్ ఏఈ

సౌకర్యాలు కల్పించాలి..



మండల కార్యాలయాల వద్ద నీడ, తాగు నీటి సౌకర్యం లేదు. దీంతో తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ కార్యాలయాల్లో పనుల కోసం వచ్చిన వారు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే తాగు నీటి సౌకర్యంతో పాటు కార్యాలయంలో వేచి ఉండడానికి టెంట్ లేదా షెడ్డు వంటివి ఏర్పాటు చేయాలి.

– యండపల్లి వెంకటేశ్, రేగులచలక

పనులు వెంటనే పూర్తి చేయాలి..



మండల కాంప్లెక్స్ ఆవరణంలో మొదలు పెట్టిన ప్రహరీ గోడ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి. తహసీల్దార్ కార్యాలయానికి రోడ్డు సౌకర్యంతో పాటు టాయిలెట్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి. మండలవాసులు, ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టాలి.

– బండి వెంకన్న, మల్లేపల్లి సర్పంచ్

'ఉపాధి' పనులపై సోషల్ ఆడిట్..

మస్టర్లలో కొట్టివేతలు ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది



పుఠానితండాలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలో గడిచిన మూడేళ్లకు ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ కొనసాగుతుంది. ఆయా గ్రామ పంచాయతీల్లో సోషల్ ఆడిట్‌లో సిబ్బంది గుర్తించి వాటిపై పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి సోషల్ ఆడిట్ టీం గుర్తించిన తప్పులు, అభ్యంతరాలను వెల్లడించారు. మండలంలో 2021 జనవరి 1 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన పనులపై ఆడిట్ జరుగుతుందని ఉపాధి పథకం ఏపీఎం పద్మయ్యనాయుడు తెలిపారు. ఇప్పటి వరకు 20 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్తయ్యాయని, ఈనెల 14వ తేదీన 16 గ్రామ పంచాయతీలు, 15వ తేదీన 4 గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించబడనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పుఠానితండాలో జరిగిన గ్రామ సభలో మస్టర్లలో దిద్దుబాటులు ఉన్నాయని, కూలీల వేతనాలు చెల్లించలేదని, హరితహారంలో మొక్కలు 80 శాతం మేరకు నాటించడాన్ని గుర్తించినట్లు సోషల్ ఆడిట్ బృందం సభలో వెల్లడించారు. పంచాయతీలో గడిచిన మూడేళ్లలో రూ.42.55 లక్షల విలువైన పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సభలో సోషల్ ఆడిట్ డీఆర్‌పీలు నాగరాజు, మాధవి, ఏపీఎం నాయుడు, గ్రామ పాలకులు, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సామూహిక కుంకుమ పూజలు

ఖమ్మంగాంధీచౌక్: కార్తీక మాసోత్సవాల్లో భాగంగా మార్గశిర శుద్ధ పాడ్యమి సందర్భంగా నగరంలోని శ్రీ భ్రమరాంబ శ్రీగుంటుమల్లేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సామూహిక కుంకుమ పూజల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి చండూరి రామకోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుంకుమ పూజలో పాల్గొనే మహిళా భక్తులకు దేవస్థానం తరఫున పూజా సామగ్రిని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సంచార ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని చర్చి కాంపౌండ్‌లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రస్ట్ చైర్మన్ ఆదేశాల మేరకు ఖమ్మంతో పాటు కామేపల్లి మండలం జోగ్గూడెంలో ఉచిత వైద్య సేవలతో పాటు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్‌బాబు, నర్సు సింధుప్రియ, సంస్థ సభ్యులు సాధినేని జనార్దన్‌రావు, ఎండీ గౌస్, సాయికుమార్, ఉప్పలయ్య, సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'మన ఊరు-మన బడి' పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కామేపల్లి: మండలంలోని గరిడేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీఓ విజయభాస్కరరెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలు, పిల్లల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఎం గుడిపూడి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, సర్పంచ్ దరావత్ రాంజీ, మాజీ సర్పంచ్ బోడా రాంజీ, కార్యదర్శి మాలోత్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు రూ.56 వేల దాణా వితరణ



దాణా వితరణ చేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యాన మంగళవారం నగరంలోని గొల్లగూడెం ఓం శ్రీ కృష్ణ గోశాలకు రూ. 56 వేల దాణాను వితరణ చేశారు. దాల్ మిల్ వ్యాపారులు, ఇతర వ్యాపారులు, నగర పెద్దల వితరణతో తవుడు, మినప, పెసర కంది చున్నీ, అరటి పండ్లు, కూరగాయలు, బెల్లం తదితరాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహస్వామి, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు దేవశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, చల్లా రమేశ్, వంగవీటి శ్రీనివాసరావు, ఉమాశంకర్, మురళి, రాజేంద్రప్రసాద్, పులిపాటి సంపత్, కొత్తా రాజేశ్వరరావు, బజ్జూరి రమణారెడ్డి, గజ్జి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, గోశాల ప్రతినిధులు కేసా హనుమంతరావు, చైన్‌సింగ్ రాజపురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..

కామేపల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బర్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జల్ల కమల్ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా పాన్నేకల్ గ్రామానికి చెందిన పోలేపొంగు వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యాన రూ.10 వేలు ఆర్థికసాయాన్ని వీరయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాంనాయక్, బానోత్ బాబు, మాలోత్ ప్రేమ్‌కుమార్, వల్లభనేని అశోక్, నాగండ్ల వెంకటేశ్వరరావు, శిలాసాగరపు నాగేశ్వరరావు, కుర్ర శ్రీకాంత్, దండుగల నాగయ్య, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న గింజల నర్సింహారెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుంది..

ఖమ్మంక్రైం: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్‌పర్సన్ హృదయ్ మీనన్ అన్నారు. మంగళవారం పోలీస్ హెడ్ ఆవరణలో స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అదే స్ఫూర్తితో క్రీడల పట్ల దృష్టి సారిస్తే మానసికోల్లాసం, చురుకుదనం, సమయస్ఫూర్తి, పోరాటపటిమ, క్రమశిక్షణ వంటి లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. మూడు రోజుల పాటు క్రీడలు జరగనున్నాయని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న హృదయ్‌మీనన్

ఎమ్మెల్యే 'కూనంనేని'కి ఘనస్వాగతం



నేలకొండపల్లి: కూనంనేనిని సన్మానిస్తున్న నాయకులు

రఘునాథపాలెం/నేలకొండపల్లి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా తొలిసారి విచ్చేస్తుండగా.. రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం, నేలకొండపల్లిలో మంగళవారం సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెం శాసనసభ్యుడిగా ఎన్నికైన కూనంనేని విజయోత్సవ ర్యాలీ, అభినందన సభ మంగళవారం ఖమ్మంలో నిర్వహించగా.. సభకు వస్తున్న తరుణంలో వి. వెంకటాయపాలెం గ్రామం వద్ద సీపీఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి రావెళ్ల సురేశ్‌ల ఆధ్వర్యాన గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు కిలారు వెంకటరమణ, కుతుంబాక సీతారాం, గరిడి రాంబాబు, అమరనేని వెంకటేశ్వర్లు, కిశోర్, శాఖమూరి నగేశ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లిలో కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, డివిజన్ నాయకుడు యడవల్లి నాగరాజు తదితరులు కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మల్లేబోయిన ఉపేందర్ తదితరులు అభినందనలు తెలిపారు.

మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గుండాల కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని సంఘం నేత, ఆర్జేసీ విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అన్నారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన సంఘం ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్న మున్నూరుకాపులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మున్నూరు కాపు ఫెడరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం అసోసియేషన్ బాధ్యులు గుండాల కృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు కొత్తా సీతారాములు, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, హనుమంతరావు, నాగరాజు, రాంబాబు, అచ్యుతరావు, నాగేశ్వరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం..



సమావేశంలో మాట్లాడుతున్న దుగ్గి కృష్ణ

కామేపల్లి: ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి పోరాడేది సీపీఎంనే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుండా భిక్షారెడ్డి భవనంలో ఇంజం నాగభూషణం అధ్యక్షతన నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి ఒక బలమైన పార్టీగా నిలబడింది ఒక్క సీపీఎం మాత్రమేనన్నారు. సీపీఎం కార్యకర్తలు నీతి నిజాయితీకి కట్టుబడి నిబద్ధతో పని చేశారని, తాము గెలిచినా, ఓడినా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి సమస్యలను పరిష్కరించుకుంటామని చెప్పారు. మతోన్మాద పార్టీ బీజేపీని గద్దె దించే వరకూ తమ పోరాటం ఆగదని, ప్రజలు సీపీఎంకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, గుండా వెంకటరెడ్డి, బాదావత్ శ్రీను, ఆడప ఉపేందర్, కిన్నెర రామచంద్రయ్య, బాలకృష్ణ, ఉప్పతల వెంకన్న, కాటినేని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పురోహితుల వనసమారాధన



సామూహిక వనభోజనాలు చేస్తున్న పురోహిత కుటుంబాలు

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఖమ్మం పట్టణ స్తంభాద్రి పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యాన మంగళవారం కార్తీక వనసమారాధనను ఘనంగా జరుపుకున్నారు. పౌరహిత బ్రాహ్మణ కుటుంబాలు సకుటుంబ సపరివార సమేతంగా 600 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీలక్ష్మీధాత్రి సమేత .లక్ష్మీనారాయణ కార్తీక దామోదర పూజ, వేద స్వస్తి ఆశీర్వచనం, అన్న ప్రసాదన వంటి కార్యక్రమాలు నిర్వహించి పలువురిని సత్కరించి పురోహిత సంఘం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మారుతి వీరభద్రప్రసాద్, అవధానుల కృష్ణ శాస్త్రి, కోశాధికారి దిలీప్ శర్మ, సతీశ్ శర్మ, గిరిశర్మ, శ్రీధర్ శర్మ, ఖమ్మం పట్టణ పురోహితులు, పెద్దలు సత్యనారాయణ, దుర్గాప్రసాద్ శర్మ, రామ్మోహన్‌శర్మ, సాయిరాం శర్మ, శ్రీనివాస్‌శర్మ, అనిల్ శర్మ, యుగంధర్ శర్మ,ప్రసాద్‌శర్మ,మహాదేవ్‌శర్మ పాల్గొన్నారు.

సమ్మె బాట పట్టిన పోస్టల్ సిబ్బంది



కూసుమంచి: నినాదాలు చేస్తున్న సిబ్బంది



తిరుమలాయపాలెం: పిండిప్రోలు సబ్ పోస్టాఫీస్ ఎదుట పోస్టల్ సిబ్బంది ఆందోళన

కూసుమంచి/తిరుమలాయపాలెం: తమ డిమాండ్ల సాధన కోసం కూసుమంచి, తిరుమలాయపాలెంలోని పోస్టల్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది కూసుమంచి, పిండిప్రోలు సబ్ పోస్టాఫీస్ ఎదుట మంగళవారం నుంచి సమ్మెబాట పట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సిబ్బందికి 8 గంటల పనిదినాలతో పాటు గ్రూపు ఇన్సురెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పెయిడ్ లీవ్స్ 180 రోజుల వరకు దాచుకుని మార్చుకునే అవకాశం కల్పించాలని, ఉద్యోగోన్నతి కల్పించాలని నినాదాలు చేశారు. జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని, టార్గెట్లు, మేళాల రూపంలో ఉద్యోగులకు వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది వెంకటరావు, జాన్‌పాషా, రామారావు, గౌసుద్దీన్, మహాలక్ష్మి, సోమేశ్వరరావు, ప్రశాంతి, దిలీప్, విష్ణువందన, మేరిగ వెంకయ్య, పుష్పలత, గంగోత్రి, తేజశ్రీ, పాషా, సాయికుమార్, సాయినాథ్, మణికంఠ, రాజేశ్, సందీప్, వినోద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో సీఎస్‌సీ ప్రథమ సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ.. పలు బహుళజాతి కంపెనీలతో ఎంఓయూ ఒప్పందాలను కుదుర్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకుసాగాలన్నారు. కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేయగా.. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె. అమిత్ బింధాజ్ పాల్గొన్నారు.